క్లుప్తంగా

ప్రత్యేక అలంకరణలో విజయగణపతి


విజయగణపతి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.

భక్తిశ్రద్ధలతో హరినామ సంకీర్తన


నగర సంకీర్తన చేస్తున్న కమిటీ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని కలెక్టర్ బంగ్లా వద్ద శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు శనివారం నగరవీధుల్లో హరినామ సంకీర్తనలు చేశారు. మాఫూరివీధి, జెడ్పీ రోడ్డు, కంపోస్టుకాలనీ, ఏపీహెచ్‌బీ కాలనీ, రాధాకృష్ణానగర్ మీదుగా ఆలయానికి చేరుకున్నారు. అర్చకులు బూరాడ వంశీ ఆధ్వర్యంలో స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు నందికేశ్వరరావు, అధ్యక్షుడు మర్రి యోగేశ్వరరావు, కార్యదర్శి బెహరా నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఐదు దశాబ్దాల సమస్యకు మోక్షం


శ్మశాన వాటికలో బోరు వేస్తున్న దృశ్యం

జి.సిగడాం: గత 50 ఏళ్లుగా పరిష్కారం కాని సమస్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో పరిష్కారమైందని బాతువ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బూటు అప్పారావు అన్నారు. శనివారం ఎస్సీల శ్మశానవాటికలో మండల పరిషత్ నిధులతో బోరు పనులు ప్రారంభించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ముళ్ల పాపినాయుడు, ఎం.టి.నాయుడు, ముళ్ల రాజేష్, పి.సన్యాసినాయుడు, శ్రీను, పోలినాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు బలగ ప్రాంతంలో విద్యుత్ అంతరాయం

అరసవల్లి: శ్రీకాకుళం–ఆమదాలవలస రహదారి విస్తరణలో భాగంగా చెట్ల తొలగింపు పనులు జరగనున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆపరేషన్స్ ఈఈ బయ్యన్నాయుడు, డీ–2 ఏఈ జె.సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ట్స్ కళాశాల రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ ఏరియా, పొడుగు నారాయణమ్మ కాలనీ, ఆంధ్రా బ్యాంకు ఏరియా, బలగ, రిమ్స్ జంక్షన్, మడ్డివీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కార్పొరేట్‌కు దీటుగా బోధన

జి.సిడాం: కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన అందేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని మండల ప్రత్యేకాధికారి బి.వి.ప్రసాదరావు, ఎంపీడీఓ నిశ్చల అన్నారు. శనివారం నిద్దాం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన (ఐఎఫ్‌బీ) పర్యవేక్షణ –2 పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్.నిర్మల, ఎంఈఓ–2 ముళ్ల శ్రీనివాసరావు, హెచ్‌ఎం ఎస్.భాస్కరరావు, పెద్ది గోవిందరావు, కిల్లారి వెంకటరమణ, పద్మజ, సీతరాజు, రాహుల్, కూర్మయ్య, పారదేశం, సత్యవాణి పాల్గొన్నారు.

పక్కాగా మెనూ అమలు


భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

జి.సిగడాం : ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకాన్ని ఏజెన్సీలు సమర్థంగా నిర్వహించాలని ఎంఈఓ–2 ముళ్ల శ్రీనివాసరావు సూచించారు. శనివారం నిద్దాం ప్రాథమికోన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకం మెనూ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈయనతోపాటు హెచ్‌ఎం ఎస్.భాస్కరరావు, పెద్ది గోవిందరావు, ఉపాధ్యాయులు కిల్లారి వెంకటరమణ, కూర్మయ్య, సీతరాజు, పారదేశం, సత్యవాణి, పద్మజ, పాల్గొన్నారు.

సమన్వయంతోనే నేర నియంత్రణ


అర్ధ సంవత్సర నేర సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

శ్రీకాకుళం క్రైమ్ : అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తే నేర నియంత్రణ సాధ్యమవుతుందని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా, ఎస్పీ జీఆర్ రాధిక అధికారులకు సూచించారు. శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎస్పీ రాధిక అధ్యక్షతన వివిధ శాఖల ఉన్నతాధికారులు, పోలీసు అధికారులతో నిర్వహించిన అర్ధ సంవత్సర నేర సమీక్ష సమావేశానికి కలెక్టర్ లాఠకర్, జడ్జి అహ్మద్ మౌలానాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ మేరకు ఎస్పీ జిల్లాలోని రహదారి, ప్రమాదాల నివారణకు, నేర నియంత్రణకై చేపడుతున్న చర్యలు గురించి తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ అంతా కలిసికట్టుగా పనిచేసి నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో కుల ధృవీకరణ పత్రాలు త్వరితగతిన అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ జైలులో ఉన్న ముద్దాయిలకు అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు డీఎంహెచ్‌ఓ ప్రతిరోజూ రొటేషన్ పద్ధతిలో ఓ వైద్యాధికారితో జిల్లా జైలులో వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. కేసుల విచారణలో సరైన సాక్ష్యాధారాలు, కేసు పత్రాలు సమర్పించాలని సూచించారు. ఎస్పీ రాధిక మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణకై ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు సాయంత్రం ఆరు గంటల తర్వాత జరుగుతున్నాయన్నారు. ప్రయాణ సమయంలో రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ఫారెస్టు అధికారి నిషాకుమారి, అదనపు ఎస్పీలు టీపీ విఠలేశ్వరరావు (క్రైమ్), జె.తిప్పేస్వామి (అడ్మిన్), డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ ఎం.నాగమల్లేశ్వరరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు తిరుమలరావు, నాగభూషణ్, శివకుమార్, జిల్లాలోని పోలీసు అధికారులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


ఫరీదుపేటలో మహిళలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఫరీదుపేటలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి మంజూరైన ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన బ్రోచర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 99 శాతం అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, అందని ఒక్క శాతం సమస్యలు జగనన్న సురక్షలో పరిష్కరించి అందజేస్తున్నట్లు చెప్పారు. కులం, మతం, వర్గం, పార్టీ చూడకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. వలంటీర్ వ్యవస్థపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు వారి అభద్రతా భావానికి నిదర్శనమని చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా రానున్నది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, వ్యవసాయాధికారి సురేష్, పీఆర్‌ఏఈ సూర్యచంద్ర, వెలుగు ఏపీఎం రామ్మూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దివ్య, హౌసింగ్ ఏఈ రాజేంద్రప్రసాద్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బొడ్డేపల్లి సుధాకర్‌రావు, సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, నాయకులు సత్తారు గోపి, మొదలవలస కృష్ణారావు, సీపాన వెంకటరావు, పైడి వాసుదేవరావు, పైడి రంగనాథం, పైడి త్రి మూర్తులు, పైడి భాస్కరరావు, సీరపు శ్రీరామ్మూర్తి , ముద్దాడ శంకరరావు, దుంప చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి


ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ట్రాఫిక్ డీఎస్పీ ప్రసాదరావు

శ్రీకాకుళం క్రైమ్ : అతి తీవ్ర నేరాల కేసులతో పాటు ప్రాధాన్యతా కేసుల దర్యాప్తు ముమ్మరం చేయాలని ఎస్పీ రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం జెడ్పీ సమావేశ మందిరంలో జూన్ నెలకు సంబంధించి నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రేవ్, ప్రాపర్టీ నేరాలు, ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ, ఎన్డీపీఎస్, మిస్సింగ్ కేసులు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం నేరాలు, మిస్సింగ్ కేసుల ఛేదన, కేసుల పరిష్కారం, దర్యాప్తు, సమాచారం సేకరణ, సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నివారణాచర్యలు, బెస్ట్ ఫైరింగ్ వంటి పలు అంశాలపై ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించారు. వీరిలో ట్రాఫిక్ డీఎస్పీ సిహెచ్‌జీవీ ప్రసాదరావు, సీఐలు జి.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, ఎస్‌ఐలు బలివాడ గణేష్, అలీ మహ్మద్, బి.హైమావతి, ఎల్.రామకృష్ణ, ఎస్.బాలరాజు, ఎ.విజయ్‌కుమార్, ఎం.గోవిందరావు, ఎ.కోటేశ్వరరావు, జి.రాజేష్, మహిళా పోలీసులు ఎన్.గాయత్రి, టి.తేజవతి, ఎ.హారతి ఉన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీలు టి.పి.విఠలేశ్వరరావు, జె.తిప్పేస్వామి, డీఎస్పీలు డి.బాలచంద్రరెడ్డి, యర్రగుంట శృతి, నాగేశ్వరరెడ్డి, ఎస్.బాలరాజు, ఎస్.వాసుదేవ్, సీహెచ్‌జీవీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో డిగ్రీ చివరి సెమిస్టర్ ఫలితాలు


ఫోన్‌ఇన్‌లో పాల్గొన్న వీసీ వెంకటరావు

ఎచ్చెర్ల క్యాంపస్: త్వరలో డిగ్రీ చివరి సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయనున్నట్లు బీఆర్‌ఏయూ వీసీ నిమ్మ వెంకటరావు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో డయల్ యువర్ యూనివర్సిటీ ఫోన్ ఇన్‌లైన్ శనివారం నిర్వహించారు. డిగ్రీ చివరి సెమిస్టర్ ఫలితాలపై ఎక్కువ మంది విద్యార్థులు ప్రశ్నించారు. దీంతో కనీసం రెండు వారాల్లో పరీక్ష ఫలితాలు వెల్లడిస్తామన్నారు. రీవాల్యుయేషన్ ఫలితాల్లో జాప్యంపై విద్యార్థులు ప్రశ్నించగా, విడుదలపై దృష్టి పెడతామని అధికారులు తెలిపారు. జిల్లాలో రెండు బీఎడ్ కళాశాలల బోధకులకు జీతాలు సక్రమంగా చెల్లించటం లేదని ఫిర్యాదు చేశారు. విచారణ చేస్తామని అధికారులు తెలిపారు. డిగ్రీ ఇయర్ ఎండ్ స్పెషల్ డ్రైవ్ పరీక్షపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ సీహెచ్ రాజేంద్ర ప్రసాద్, ప్రిన్సిపాళ్లు బిడ్డిక అడ్డయ్య, ఎస్.ఉదయ్‌భాస్కర్, చింతాడ రాజశేఖర్‌రావు పాల్గొన్నారు.

మెండల్ జీవితం స్ఫూర్తిదాయకం

శ్రీకాకుళం న్యూకాలనీ: గ్రిగర్ జాన్ మెండల్ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకరనారాయణ అన్నారు. సెమినార్ హాల్‌లో శనివారం జన్యుశాస్త్ర పిత గ్రిగర్ మెండల్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలోఅసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరత్న సుప్రియ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, అకడమిక్ కోఆర్డినేటర్ చింతాడ కృష్ణారావు, జంతుశాస్త్ర విభాగాధిపతి కె.సుజాత, హేమ పద్మజా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ


మంగయ్యనాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

లావేరు: మండలంలోని మురపాక గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు తేనేల మంగయ్యనాయుడు, బెజ్జిపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఐ.వి.రమణ తల్లి మహాలక్ష్మీ ఇటీవల మృతి చెందారు. వీరి కుటుంబాలను శనివారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడు, జేసీఎస్ రణస్థలం మండల కన్వీనర్ చిల్లా వెంకటరెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వట్టి సత్యనారాయణ, సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివాసనాయుడు, చిన్నయ్యపేట సర్పంచ్ కలిశెట్టి భాస్కరరావు, కొత్తకోట మాజీ సర్పంచ్ శివాంగం నాగరాజు, సోషల్ మీడియా మండల కో కన్వీనర్ మీసాల జగన్ తదితరులు పరామర్శించారు.

ఎచ్చెర్ల క్యాంపస్: అల్లినగరం గ్రామానికి చెందిన మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మాడుగుల మురళీధర్‌బాబా కుమారుడు రాజీవ్ శుక్రవారం సాయంత్రం పాముకాటుకు గురై శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్, ఎంపీపీ మొదలవలస చిరంజీవి రాజీవ్‌ను పరామర్శించారు. నాయకులు కూనపు నర్సింహారావు, మంత్రి శ్రీను, కిల్లారి మధు పాల్గొన్నారు.

ముగిసిన అఖండ సంపూర్ణ రామాయణ పారాయణం


ఏనుగు వాహనంపై ఊరేగింపు చేస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక చేపలవీధిలోని అనంత భారతి ఆర్ష విజ్ఞాన వాటిక ఆధ్వర్యంలో 72 గంటల సంపూర్ణ రామాయణం సామూహిక పారాయణ శనివారంతో ముగిసింది. నిర్వాహకులు భాస్కరభట్ల శ్రీరామశర్మ ఆధ్వర్యంలో సీతారామచంద్ర, లక్ష్మణ సమేత విగ్రహాలను ఏనుగు వాహనంపై ఉంచి తిరువీధుల్లో జై శ్రీరామ్ అంటూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన సభా మండపంలో విగ్రహాలను వేదికపై ఉంచి సంప్రదాయబద్ధంగా కల్యాణం జరిపించారు. అనంతరం శ్రీరామపట్టాభిషేక మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. పట్టాభిషేక పారాయణ, లక్ష పుష్పార్చనలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముట్నూరు శ్రీనివాస శాస్త్రి, సవితా శ్రీకాంత్, సుందర పవన్ శర్మ, కట్టమూరి చంద్రశేఖర్, అయ్యసోమయాజుల శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి తిరునక్షత్ర పూజలు


గోదాదేవికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు


కోదండ రామాలయంలో గోదాదేవికి పూజలు

శ్రీకాకుళం కల్చరల్: పీఎస్ కాలనీలోని నారాయణ తిరుమల వేంకటేశ్వరుని ఆలయంలో శనివారం గోదాదేవి తిరునక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు గురుబెల్లి శ్రీనివాసు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. వేంకటరామానుజ సేవాదళం ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు.

కోదండ రామాలయంలో..

శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని కోదండ రామాలయంలో శనివారం గోదాదేవి తిరునక్షత్రపూజలు ఘనంగా జరిగాయి. అర్చకులు బంకుపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించి తిరుప్పావై ప్రవచనాలు భక్తబృందం చదివారు.

రోడ్డు పనులు ప్రారంభం


శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: మండలంలోని పెదగనగళ్లవానిపేటలో తుపాకుల బిల్డింగ్ నుంచి సీసీ రోడ్డు పనులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చీకటి గురుమూర్తి శనివారం ప్రారంభించారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు చొరవతో పంచాయతీ అభివృద్ధి పనులకు సుమారు రూ.17 లక్షలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మైలపల్లి పోలీసు, గనగళ్ల రాములు, శ్రీనివాస్, జంగమయ్య పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం


మట్లాడుతున్న రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వరరావు

శ్రీకాకుళం పాతబస్టాండ్: రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను అణగదొక్కే ప్రయత్నం జరుగుతోందని, రాజ్యాంగ విలువలను కాపాడుకుందామని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ప్రతినిధులు అన్నారు. శనివారం నగరంలోని ఎంపీఆర్ న్యాయ కళాశాలలో 'భారత రాజ్యాంగం –సవాళ్లు' అనే అంశంపై చర్చ నిర్వహించారు. కార్యక్రమంలో ఐలు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు దుప్పల రమణారావు, బీసీ న్యాయవాదులు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆగూరి ఉమామహేశ్వరరావు, న్యాయకళాశాల ప్రిన్సిపాల్ మోసే పాల్గొన్నారు.

హిందీపై భయం వీడాలి


విద్యార్థులకు ప్రమాణపత్రాలు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం రమణ

లావేరు: విద్యార్థులు హిందీ సబ్జెక్టుపై భయం వీడి ఇష్టపడి చదవాలని బెజ్జిపురం హైస్కూల్ హెచ్‌ఎం ఎస్.రమణ అన్నారు. హిందీ మంచ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీ ప్రచార సభ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శనివారం ప్రమాణపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హిందీ మంచ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంపివలస రామారావు మాట్లాడుతూ 2005 నుంచి ఏపీ హిందీ ప్రచార సభ ద్వారా హిందీ ప్రచారం కొనసాగించి వేలాది మంది విద్యార్థులకు హిందీ భాషలో ప్రావీణ్యం కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సీఆర్‌పీ జి.సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పైడి గోపాలరావు, వి.పద్మావతి, కె.మురళి, వై.చిరంజీవులు, దమయంతి, రమణమూర్తి, జె.జె.సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త


మాట్లాడుతున్న నైరా సర్పంచ్ అరవల రామ్ ప్రతాప్

శ్రీకాకుళం రూరల్: వర్షాల సీజన్ కావడంతో ఎక్కువగా కళ్లకలకలు, జ్వరాలు వ్యాపించే అవకాశం ఉన్నందున, అందరూ అప్రమత్తంగా ఉండాలని నైరా పంచాయతీ సర్పంచ్ అరవల రామ్‌ప్రతాప్ అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. సమావేశంలో హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

25న కొబ్బరి చిప్పల వేలం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బ్రిడ్జిరోడ్డులో కనకదుర్గా దేవి ఆలయంలో ఈ నెల 25న కొబ్బరి చిప్పల వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ శ్యామలరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 ఆగస్టు 1నుంచి 2025 జూలై 31 వరకు రెండేళ్ల కాలానికి వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు రూ.10వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని కోరారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

సెప్టెంబర్ 24న బాడీబిల్డింగ్ పోటీలు



శ్రీకాకుళం న్యూకాలనీ: సెప్టెంబర్ 24న ఫ్లెక్స్ జిమ్ ఆధ్వర్యంలో ఆలిండియా ఓపెన్ బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ఎం.వి.స్వరూప్ అన్నారు. శనివారం నగరంలోని మండల వీధిలో తన స్వగృహంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫ్లెక్స్ జిమ్ అధినేత కొమ్మాన గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు వివరించారు.

సంక్షేమానికి సంపూర్ణ భరోసా


రణస్థలం: పైడిభీమవరంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


ఎచ్చెర్ల క్యాంపస్: ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ మొదలవలస చిరంజీవి


జి.సిగడాం: నిద్దాంలో ధ్రువపత్రాలను అందిస్తున్న నాయకులు

రణస్థలం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం పైడిభీమవరం–1 గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.దుర్గారావు, తహసీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు లంకలపల్లి ప్రసాద్, చిల్లా వెంకటరెడ్డి, పైడిభీమవరం ఎంపీటీసీలు మునకాల దుర్గారావు, ఆకల శ్రీనివాసరావు, అల్లంపల్లి బాషా, నారాయణప్పారావు తదితరులు పాల్గొన్నారు.

భగీరథపురంలో..

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామ సచివాలయం యూనిట్‌గా ప్రతి సమస్య పరిష్కారం లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మొదలవలస చిరంజీవి తెలిపారు. భగీరథపురం గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్షలో భాగంగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణమూర్తి, నాయకులు మురళీధర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

వెలగాడ, నిద్దాంలో..

జి.సిగడాం: అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో వరమని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ అన్నారు. వెలగాడ, నిద్దాంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.వి.ప్రసాదరావు, ఎంపీడీఓ నిశ్చల, డీటీ ఎస్.నిర్మల, వైస్ ఎంపీపీ మీసాల సాధ్వీమణి, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, సర్పంచులు భూపతి సురేష్‌కుమార్, బొల్లా జనార్దనరావు, ఎంపీటీసీ సభ్యురాలు శాంతి, సర్పంచ్‌లు సాకేటి నాగరాజు, తొత్తడి రామారావు, వడిశ మహేశ్వరరావు, చిత్తిరి మోహన్, నాయకులు బాలి అప్పలసూరి, మీసాల రాంబాబు, పల్లేటి సన్యాసిరావు, మామిడి బలరాం, నల్లి తవిటినాయుడు, శ్రీనివాసరావు, నారాయణరావు, పంచాయతీ కార్యదర్శి చేబ్రోలు సురేష్, రామకృష్ణ పాల్గొన్నారు.